యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

అంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి [illegible] తేది. 15.12.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం [illegible] ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ రాజీవ్ చక్రవర్తి | సంప్రదించవలసిన ఫోన్ నెం.8210009857

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి, డి.నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ అలవాల తిరుమల రెడ్డి, తండ్రి. మధాకర్ రెడ్డి, 4-98, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ నల్లపునేని రవి కుమార్, తండ్రి. ఎస్. వెంకట సుబ్బయ్య, డి.నెం.9-467, ఎ బి నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.8,32,230.15 పై (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల రెండు వందల ముప్పై రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తదుపరి ఖర్చులు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.1, సర్వే నెం.[illegible] లోని విస్తీర్ణం 206.1 చ.గ.లలోని ఖాళీ స్థలం శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : మల్లినేని లక్ష్మయ్య గారి భూమి. విస్తీర్ణం 35 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.2 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అ.లు, పడమర : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 35 అ.లు. ఉత్తరం : ప్లాట్ నెం.20 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అ.లు.

ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2, సర్వే నెం. 380/1ఏ లోని విస్తీర్ణం 141.33 చ.గ.లలోని ఖాళీ స్థలం శ్రీ గుండల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : మల్లినేని లక్ష్మయ్య గారి భూమి, విస్తీర్ణం 24 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.3 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అ.లు, పడమర : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.1 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అ.లు.

రిజర్వు ధర : రూ.12,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,25,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీమతి గుండవరపు లక్ష్మీ కాంతమ్మ, భర్త. జి. మాధవ రావు, డి.నెం.24-3-51/2, దూబగుంట, కనిగిరి రోడ్డు, కందుకూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా-523105. 2) శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ, దూబగుంట, కనిగిరి రోడ్డు, కందుకూరు మండలం, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా-523105. 3) శ్రీమతి కస్తూరి వెంకమ్మ, భర్త. బి. వెంకటేశ్వర్లు, శ్రీరామ్ నగర్, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,58,062.17 పై (అక్షరాల పదహారు లక్షల యాభై ఎనిమిది వేల అరవై రెండు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, ప్లాట్ నెం.35, సర్వే నెం.68/1 వద్ద గల 180 చ.గ.లు విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన ప్లాట్ శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.12 యొక్క స్థలం, విస్తీర్ణం 30 అ.లు, దక్షిణం : 25 అ.ల వెడల్పు రోడ్డు, [illegible]

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, ప్లాట్ నెం.36, సర్వే నెం.68/1 [illegible]

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

3) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.9,85,350.90 పై [illegible] తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.15,40,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

4) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.13,13,589.18 పై [illegible] తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి నెం.1 : [illegible]

రిజర్వు ధర : రూ.5,28,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.52,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.6,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.68,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

5) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,27,941.05 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.15,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.19,13,873.41 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.25,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,56,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.26,000/-

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.20,10,683.95 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.11,03,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,10,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.10,55,066.13 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఐటమ్ నెం.1 : [illegible] ఐటమ్ నెం.2 : [illegible] ఐటమ్ నెం.3 : [illegible]

రిజర్వు ధర : రూ.15,81,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

9) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.15,58,671.03 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.17,63,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,76,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

10) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,67,238.11 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.13,05,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,30,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

11) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.14,61,132.27 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.12,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) శ్రీమతి గుండల రజని, భర్త. జి.విజయభాస్కర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ.నారాయణ, దూబగుంట, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-523105.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,22,732.34 పై (అక్షరాల పదహారు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల ముప్పై రెండు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, దూబగుంట ఏరియా, సర్వే నెం.81/18 వద్ద 389 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ గారికి చెందినది. హద్దులు : తూర్పు : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము-81 అ.లు, పడమర : గొర్రిపాటి రమేష్ నాయుడు స్థలము-81.4 అ.లు, ఉత్తరం : 10 అడుగుల వెడల్పు బజారు-41 అ.లు, దక్షిణం : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము - 47 అ.లు.

రిజర్వు ధర : రూ.18,78,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,87,800/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

13) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) శ్రీమతి కనమల్లపూడి సరోజనమ్మ, భర్త : కె.వున్నారావు, ఇంటి నెం.2-111, బ్రాంచ్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101.
2) శ్రీ కొల్లె సాంబశివరావు, తండ్రి : కె.నరసింహ రావు, ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.17,50,718.55 పై (అక్షరాల పదిహేడు లక్షల యాభై వేల ఏడు వందల పద్దెనిమిది రూపాయల యాభై ఐదు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.60, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 260 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు శ్రీమతి కనమల్లపూడి సరోజనమ్మ, భర్త. కె.వున్నారావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : పలిపర్తి అప్పల రాజు మరియు ఇతరుల స్థలము, ఉత్తరం : కనమల్లపూడి వున్నారావు గారి స్థలము, దక్షిణం : ల్యామల వెంకటేశ్వర్లు గారి స్థలము.

రిజర్వు ధర : రూ.15,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,000/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

14) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.13,06,893.18 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.15,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,55,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

15) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible] 3) శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,04,249.57 పై (అక్షరాల పదహారు లక్షల నాలుగు వేల రెండు వందల నలభై తొమ్మిది రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, [illegible] గ్రామం, ప్లాటు నెం.193, సర్వే నెం.లు 87, 92/ఎ4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 ల వద్ద 288.22 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి. కె.వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఇతరుల భూమి - 33 అ.లు, పడమర : 24 అ.లు వెడల్పు బజారు - 33 అ.లు, ఉత్తరం : ఇతరుల భూమి-79.9 అ.లు, దక్షిణం : ప్లాటు నెం.194 - 74.9 అ.లు.

రిజర్వు ధర : రూ.14,92,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,49,200/- | బిడ్ పెంపుదల : రూ.20,000/-

కందుకూర్-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె. గోపన్న | సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055833

16) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి గొర్రెపాటి జయకుమారి, భర్త: శ్రీ గొర్రెపాటి పూర్ణ చంద్ర శేఖర్ రెడ్డి, డి.నెం.3-50ఎ, లింగసముద్రం గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.27,83,513.59 పై (అక్షరాల ఇరవై ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల పదమూడు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, [illegible] సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 2వ అంతస్తులోని 970 చ.అ.లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.201, కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావత్తు ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.202, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : 9 అ.ల వెడల్పు ఉమ్మడి వరండా, పడమర : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.6,62,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.66,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

17) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ పల్లమల్లి విజయకుమార్, తండ్రి. వెంకటేశ్వర్లు, డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 2) శ్రీమతి పల్లమల్లి వెంకట సుజాత, భర్త. పల్లమల్లి విజయకుమార్ (సహ-ఋణగ్రహీత), డి.నెం.1-8-73, వాసవి నగర్, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 3) శ్రీ రాజేష్ మద్దాలి, తండ్రి. లక్ష్మీ నారాయణ (హామీదారు), డి.నెం.15-4-15, పెద్ద బజారు, వినాయక గుడి ప్రక్కన, కందుకూరు, ప్రకాశం జిల్లా.

బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.21,42,728.06 పై (అక్షరాల ఇరవై ఒక లక్షల నలభై రెండు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఆరు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు, ఓవి రోడ్డు, హెచ్‌పి పెట్రోల్ బంక్ యొక్క వెనుక వైపు ఏరియా, ఓవి రోడ్డు ఏరియా, ప్లాట్ నెం.8, [illegible] గ్రామ సర్వే నెం.505/2 వద్ద సాయి గ్రూప్ హౌస్ నందు 1వ అంతస్తులోని 970 చ.అ.లు విస్తీర్ణం గల భూమి నందు ప్లాట్ నెం.102 యొక్క యావత్తు ఆస్తినకు ఐటమ్ నెం.1 : ప్లాట్ నెం.102 యొక్క కార్పెట్ ఏరియా-789 చ.అ.లకు హద్దులు : ఉత్తరం : 4 అ.ల ఉమ్మడి వరండా, తూర్పు : ప్లాట్ నెం.103, దక్షిణం : [illegible]

రిజర్వు ధర : రూ.7,76,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.77,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

18) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.16,42,765.97 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.30,16,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,01,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,000/-

19) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,72,964.03 పై [illegible]

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.22,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

20) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) :
1) [illegible]
2) శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి. కుమ్మర నారయ్య, పాత ఉప్పలూరు గ్రామము, టింటలమేటి పోస్ట్, కొండాపురం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
3) శ్రీ వేగ కోటేశ్వర రావు, తండ్రి. వెంకట కృష్ణయ్య, ఐ.నెం.19-2-98, కాళిదాసు వారి వీధి, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,72,964.03 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, యార్రా వద్దిపాలెం, వార్డు నెం.16, బ్లాక్ నెం.6, సర్వే నెం.లు 865/1ఏ1ఏ2ఏ1లో, డి.నెం.16-6-9లో ఉన్న 64.11 చ.గ.లు నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ కుమ్మర శ్రీనివాసులు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : [illegible] గారి ఇంటి గోడ-38.6 అ.లు, దక్షిణం : కోకల కృష్ణ రావు గారి ఇంటి గోడ-38.6 అ.లు, తూర్పు : [illegible] ఆంజనేయులు గారి స్థలం-15 అ.లు, పడమర : మున్సిపాలిటీ రోడ్.

రిజర్వు ధర : రూ.7,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అద్దంకి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. బాలాజి | సంప్రదించవలసిన ఫోన్ నెం.7893535664

21) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ వైపు వెంకట రెడ్డి, తండ్రి. చిన వెంకట రామి రెడ్డి, 402, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201. 2) శ్రీ పిల్లం వెంకట కృష్ణ రెడ్డి, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201.

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.6,39,514.54 పై (అక్షరాల ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల పద్నాలుగు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : బాపట్ల జిల్లా, అద్దంకి నగర పంచాయితీ & మండలం, ఉత్తర అద్దంకి, కలవకూరు రోడ్డు, [illegible] గల డి.నెం.1-66, ప్లాట్ నెం.4.ఏ.16 & 17, సర్వే నెం.264, 266 ల సమానమైన సబ్ డివిజన్ సర్వే నెం.264/2, 266/1ఎ వద్ద గల 804.48 చ.గ.లు విస్తీర్ణం గల స్థలంలోని 40.22 చ.గ.లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల వై.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్ నందు (ప్లింత్ ఏరియా 1380 చ.అ.లు కామన్ ఏరియాతో కలిపి) 4వ అంతస్తులోని నివాసయోగ్యమైన ప్లాట్ నెం.402 శ్రీ వైపు వెంకట రెడ్డి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : వరండా, తూర్పు : ప్లాట్ నెం.401, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు

రిజర్వు ధర : రూ.24,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,46,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

కోరు-ఉప్పలపాడు బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. తులసీరామ్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9490597625

22) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ అను రెడీమేడ్ గార్మెంట్స్ ప్రొప్రయిటర్ : శ్రీమతి కరవేటి సునీత, షాప్ నెం.4-115/1, మద్దులూరు రోడ్డు, కొండపి, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి కరవేటి సునీత, భర్త. రంగయ్య, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర 3) శ్రీ కరవేటి రంగయ్య, తండ్రి. రమణయ్య, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.

బకాయి మొత్తం : తేది.30.04.2023 నాటికి రూ.14,22,394.74 పై (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కొండపి గ్రామం & మండలం, డోర్ నెం.2-61, సర్వే నెం.115 మరియు 117/1 వద్ద 202 చ.గ.లు లేదా 168.89 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి & నివాసయోగ్యమైన భవనం (ప్లింత్ ఏరియా 487.50 చ.అ.లు) అన్ని అనుబంధిత హక్కులతో గల యావత్తు ఆస్తి యజమాని శ్రీమతి కరవేటి సునీత, భర్త. రంగయ్య గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : బజారు, తూర్పు : [illegible] గారి ఇల్లు మరియు బజారు. దక్షిణం : కుమ్మర [illegible] గారికి చెందిన స్థలం, పడమర : దామరమడుగు నాగేశ్వర రావు గారి ఇంటి స్థలం.

రిజర్వు ధర : రూ.14,75,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,47,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

రావిసూపల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి.జయపాల్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం.9010699165

23) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ సాయి రమణ షీప్ ఫార్మ్, ప్రొప్రైటర్ : శ్రీ నంకు వెంకట రమణ, తండ్రి : శ్రీ మధుసూదనరావు, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007. 2. శ్రీ నంకు వెంకట రమణ, తండ్రి : శ్రీ మధుసూదనరావు, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007. 3. శ్రీమతి నంకు ఉమాదేవి, భర్త: శ్రీ నంకు వెంకట రమణ, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళీనగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007

బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.50,98,453.29 పై (అక్షరాలా యాభై లక్షల తొంభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై మూడు రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు, చంద్రమౌళీ నగర్, డి.నెం.4-4-166, 5/2 లో ఉన్న 100 చ.గ.ల విస్తీర్ణం గల నివాస యావత్తు ఆస్తి శ్రీ నంకు వెంకట రమణ గారి పేరున ఉన్నది. (2248/2011, డీడ్ తేది.26.02.2011 ప్రకారం ఆస్తి వివరములు)

హద్దులు: ఉత్తరం : ప్రగతి అపార్ట్‌మెంట్ వారి ప్రహరీ గోడ, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, తూర్పు : టి ఎస్ పి వి ప్రభావతి గారి ఆస్తి, పడమర : నంకు నాగార్జున రావు గారికి చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ.55,86,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.5,58,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.56,000/-

కోర్టు స్ట్రీట్ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి. శ్రీనివాస రావు | సంప్రదించవలసిన ఫోన్ నెం. 9494346101

24) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ కాజా పవన్ కుమార్, తండ్రి. బాల శంకరరావు, డి.నెం.37-1-409/12, కొత్త డి.నెం.26-42-142, ఫ్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ కాజా శ్రీ ఆదిలక్ష్మి ప్రసన్న, భర్త. పవన్ కుమార్, డి.నెం.37-1-409/12, కొత్త డి.నెం.26-42-142, ఫ్లాట్ నెం.302, లాస్య ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. సహ-హామీదారులు : శ్రీ నాగం సత్యనారాయణ, తండ్రి. బ్రహ్మానందం, డి.నెం.34-1-34, [illegible] బజ్జి దగ్గర, [illegible] వీధి, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.25,66,026.35 పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) తదుపరి ఒనుకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలుతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, 6వ క్రాస్ రోడ్డు, భాగ్యనగర్, 4వ లేన్, డి.నెం.37-1-409/12ఎ దగ్గర, బ్లాక్ నెం.5, వార్డు నెం.6, సర్వే నెం.7, [illegible] గ్రామం వద్ద గల మొత్తం విస్తీర్ణం 436.55 చ.గ.లలోని 43.50 చ.గ.లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న "లాస్య ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.302 శ్రీ కాజా పవన్ కుమార్ గారికి చెందినది. మొత్తము స్థలం హద్దులు : తూర్పు : [illegible] గారి ఆస్తి-56 అ.లు, దక్షిణం : [illegible] గారి ఆస్తి-70 అ.లు, పడమర : 40 అ.ల వెడల్పు రోడ్-56 అ.లు, ఉత్తరం : [illegible] గారి ఆస్తి-70 అ.లు. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.32,82,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,29,000/- | బిడ్ పెంపుదల : రూ.33,000/-

(మిగతా 11వ పేజీలో)

లింగ వివక్షపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

బేస్తవారిపేట: లింగ వివక్షపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. శనివారం స్థానిక వెలుగు కార్యాలయం లో లింగ వివక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలు విద్య, ఆహారం, వైద్యం, ఆస్తి వంటి అనేక విషయాల్లో తీవ్ర వివక్షకు గురవుతున్నారన్నారు. ఈ వివక్షలను తగ్గించేందుకు ప్రభుత్వాలు అనేక చట్టాలు చేసినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. బాల్య వివాహాలు, రక్తహీనత, జెండర్ ఆధారిత హింస, ఆడపిల్లలకు విద్యపై ఎంపీడీఓ టి.పార్వతి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ, బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. వెలుగు ఏపీఎం కె. రఘునాథబాబు, సీసీలు, వీఓలు పాల్గొన్నారు.

కంభంలో డ్వాక్రా మహిళల ర్యాలీ

కంభం: జెండర్ వివక్షకు వ్యతిరేకంగా శనివారం స్థానిక స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ జరీనా ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయం నుంచి ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆడ పిల్లలపై అత్యాచారాలు అరికట్టాలని, బాల్యవివాహాలు నిరోధించాలని, మహిళలపై హింసను అరికట్టి లింగ వివక్షతను నిర్మూలించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూ డ్వాక్రా మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 22 వరకు గ్రూపు సభ్యులతో ప్రతి గ్రామంలో గ్రామ సంఘాల సమావేశంలో చర్చించి అందరికి అవగాహన కల్పించాలని కోరారు. ఎంఎస్‌వోబీలు, వీవోఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

కురిచేడు: సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్ష తగదని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం జరిగిన జెండర్ వివక్ష వ్యతిరేక ర్యాలీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్‌ఐ దేవకుమార్, ఎంపీడీఓ విజయకుమార్, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఏపీఎం సైమన్ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): సమాజంలో మహిళల పట్ల వివక్ష చూపకూడదని వైఎస్సార్ కేపీ ఏపీఎం దేవరాజ్ అన్నారు. శనివారం జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమాలను మండలంలోని రమణాలవారిపాలెం, బొద్దికూరపాడు, విఠలాపురం, తురకపాలెం, శివరామపురం గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జండర్ కార్యక్రమాలపై ర్యాలీ నిర్వహించారు. మానవహారాలుగా ఏర్పడ్డారు. ఆయా కార్యక్రమాల్లో మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, మహిళా సంఘాల ప్రతినిధులు కుమారి, సిబ్బంది కోటేశ్వరమ్మ, సుచేంద్ర పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శనివారం ఏపీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ నరసింహులు అవగాహన కల్పించారు. సమావేశాలు, ర్యాలీలు, వ్యాసరచన, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంఈఓ సుజాత, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, సిబ్బంది సాయిలు, శ్రీదేవీ, వీఓఏలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.


మార్కాపురం: మాట్లాడుతున్న ఎంపీడీఓ చందన


బేస్తవారిపేట: మాట్లాడుతున్న ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి


కురిచేడులో మానవహారంగా ఏర్పడిన మహిళలు

లింగ వివక్ష నేరం

కొనకనమిట్ల: వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా నిర్వహించే కార్యక్రమాలపైన శనివారం కొనకనమిట్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, ఎంఈఓ నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలల్లోని బాల, బాలికలకు విద్య, జెండర్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, సీసీలు యజ్ఞా, రాజయ్య, రామయ్య, వెంకటరెడ్డి, అక్టాడ్ నాగమణి, అరుణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, వీఓఏలు, సమాఖ్య ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా ఈనెల 25 నుంచి డిసెంబరు 22 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ టి. చందన అన్నారు. శనివారం డ్వాక్రా బజారులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పని ప్రదేశాల్లో వరుస వేధింపులు, మహిళలపై లైంగిక వేధింపుల సమస్యల పరిష్కారానికి అంతర్గత సంప్రదింపుల కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు అవగాహన కల్పించాలని, అలాంటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఏపీఎం రమేష్‌బాబు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: లింగ వివక్షకు ముగింపు పలకాలని ఏపీఎం వెంకటయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో లింగ వివక్ష ఇక ముగింపు అనే దానిపై పుల్లలచెరువు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పొదిలిరూరల్: మండలంలో ఆదివారం నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతుందని ఎంపీడీఓ పి. శ్రీకృష్ణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, జలజీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల కానుక, పోషణ్ అభియాన్, దీన్ దయాళ్ అంత్యోదయ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, జనధన్ యోజన, జీవన్‌జ్యోతి బీమా, నానో ఎరువులు, ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు, అటల్ బీహర్ పెన్షన్ తదితర పథకాలు గురించి ఈ యాత్రలో ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు.

వర్షంలోనూ జాతీయ గీతాలాపన


వర్షంలోనూ కొనసాగిన జాతీయ గీతాలాపన

మార్కాపురం: పట్టణంలో గత 66 రోజులుగా ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు పాత బస్టాండులోని గాంధీపార్కు, వైఎస్సార్ విగ్రహం వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం ఉదయం వర్షం పడుతున్నప్పటికీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగింది. సరిగ్గా 8 గంటలకు మైక్‌ద్వారా జాతీయ గీతం ప్రసారమవుతుంది. ఆ సమయంలో ఎక్కడివారక్కడ నిలబడి జనగణమన ఆలపిస్తున్నారు. అంబులెన్స్ మినహా ట్రాఫిక్‌ను 2 నిమిషాలపాటు నిలిపివేస్తారు.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

కంభం: వరి లోడుతో వెళ్తున్న లారీ స్థానిక హైవే రోడ్డుపై యూటర్న్ వద్ద డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటన శనివారం తెల్లవారు జామున జరిగింది. వివరాలు.. నంద్యాల నుంచి వరి లోడుతో మండపేటకు వెళ్తున్న లారీ కంభం హైవే రోడ్డు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.

ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిత


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మార్కాపురం: ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జార్జి ఫార్మసీ కళాశాల సెక్రటరీ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా శనివారం కళాశాలలో విద్యార్థుల ర్యాలీ ప్రారంభించారు. మందుల వాడకంపై అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వై. రాజా జయరావు కోరారు. ప్రొఫెసర్లు డాక్టర్ సునీత, అశోక్, ముజీబ్, సురేష్, దిల్‌షాద్, కృపాల్, శివ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి వెండి కిరీటం వితరణ


వెండి కిరీటాన్ని అందించిన ప్రసాదరావు

మార్కాపురం: పట్టణ శివార్లలోని గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఉన్న అభయాంజనేయస్వామికి శనివారం భక్తుడు జి. ప్రసాదరావు వెండి కిరీటాన్ని స్వామివారికి బహూకరించారు. కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభ్యులు యోగిరెడ్డి, రమణారెడ్డి, బాలక్కిరెడ్డి, గుంటక వెంకటేశ్వరరెడ్డి, ఎం. లక్ష్మిరెడ్డి, పేరయ్య, శేషగిరి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శాంతి కల్యాణం

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి శాంతి కల్యాణం అర్చకులు శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈవో జి.శ్రీనివాసరెడ్డి, చైర్మన్ పి. కేశవరావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు బాప్టిస్టు చర్చి వార్షికోత్సవం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని ఏబీఎం పాలెం తెలుగు బాప్టిస్టు మెయిన్ చర్చి 28వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి గోనె దానియేల్ బైబిల్ గ్రంథంలోని విషయాలను గురించి క్రైస్తవులకు వివరించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రెసిడెంట్ కొండెపోగు దేవప్రకాశం, సెక్రటరి రజినికుమార్, కోశాధికారి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఎరువుల షాపులు తనిఖీ


పురుగుమందుల షాపును తనిఖీ చేస్తున్న ఏడీఏ బాలాజీనాయక్

రాచర్ల: మండలంలోని జేపీ చెరువులోని ఎరువులు, పురుగు మందుల షాపులను గిద్దలూరు ఏడీఏ బాలాజీనాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల నిల్వల బోర్డులు, బిల్లుల పుస్తకాలు, స్టాక్ రిజిష్టర్, లైసెన్సులను పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా పురుగు మందులు అమ్ముతున్న మందులకు ధర రూ.51,150, అలాగే ఎరువులకు సరైన పత్రాలు లేకపోవడంతో రూ.55,100 ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సాంకేతిక అధికారి షేక్ మహబుబ్‌బాషా, వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్, వ్యవసాయ విస్తరణాధికారి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనుల గుర్తింపు

తాళ్లూరు (ముండ్లమూరు): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం పనులు గుర్తిస్తున్నట్లు ఎంపీడీఓ కె.యుగకీర్తి తెలిపారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో శనివారం ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-2025 ఏడాదిలో చేపట్టే పనుల ఎంపిక కోసం గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని వర్గాల వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనులు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ పోశం సుమలతాశ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ గూడా సరస్వతి, ఏపీఎం దేవరాజ్, ఏపీఓ మురళి పాల్గొన్నారు.

దుష్ప్రచారం తగదు

మార్కాపురం: మార్కాపురం టీడీపీ నేతల భూదందాలు బయటపెట్టడంతో పాటు వారి ఆదాయానికి గండి కొట్టాననే ఉద్దేశంతో తమపై, వైఎస్సార్ సీపీ నాయకులపై దుష్ప్రచారం చేస్తున్నారనీ, అయితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి పంపించి తమపై తప్పుడు ఆరోపణలు చేయిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తున్నారని కృష్ణమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఇలాంటి చీప్ ట్రిక్స్‌ను ప్రజలు పట్టించుకోరని, వాస్తవాలేమిటో అందరికీ తెలుసన్నారు.

లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

పొదిలి: స్థానిక శ్రీనిర్మమహేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సకల మాలధారణ స్వాములకు అన్నదానం జరుగుతుంది. శనివారం లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం జరిగింది. ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఫౌండేషన్ మేనేజర్ షర్మిల, షేక్ నూర్జహాన్ బేగంను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఖాదర్ బాష, ఆలయ పూజారి మురళి, గురుస్వాములు రామాపురం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్త్రీ హింసను నిర్మూలించాలి

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకుడు మాంచో ఫెర్రర్ ఆడిటోరియంలో శనివారం అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం జరిగింది. సమాజంలో మార్పు కోసం స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమని మెయింటినెన్స్ డైరెక్టర్ దాదా అన్నారు. ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ ఎస్సై పద్మజ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భార్గవి పాల్గొన్నారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ ఎక్కడో విదేశాల్లో పుట్టి ఇక్కడ సమాజానికి సేవ చేశారని కొనియాడారు. వారి వారసులైన మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి చెంచు గిరిజనులు విద్యావంతులు కావాలన్నారు.

'గ్రాండ్ క్రిస్మస్' పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సురేష్

పెద్దదోర్నాల: మండల సమైక్య సేవకుల ఆధ్వర్యంలో డిసెంబర్ 13 బుధవారం సాయంత్రం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగనున్న గ్రాండ్ క్రిస్మస్ పోస్టర్‌ను, పాంప్లెట్‌లను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ఆవిష్కరించారు. మండల పాస్టర్లు మంత్రి సురేష్‌ను గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి ఆహ్వానించారు. మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, పాస్టర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు యలకపాటి ఇశ్రాయేలు, యూనియన్ అధ్యక్షుడు సింగా రాజేష్, ఉపాధ్యక్షుడు సింగా ఏసుదానం, అడ్వైజర్స్ చాట్ల గంగయ్య, సింగా రత్నాకర్, రికార్డు రైటర్ పూర్ణకంటి జేమ్స్, సింగా ఏసన్న, యలకపాటి ప్రేమన్న, బేతం యేహాన్, చాట్ల రాజు, బుట్టి అగస్టీన్ పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

చట్టాలపై అవగాహన ఉండాలి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండాలని గిద్దలూరు అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారాధానమ్మ అన్నారు. పట్టణంలోని నంద్యాల రోడ్డు ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి చట్టబద్ధమైన జీవితాన్ని గడపాలన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల నివారణ వంటి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గిద్దలూరు సబ్‌జైలును సందర్శించి ఖైదీలకు జైలు అధికారులు ఏర్పాటు చేస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ విమలమ్మ, జైలు సూపరింటెండెంట్ లింగారెడ్డి, పారా లీగల్ వలంటీర్ మధు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్జి

క్లుప్తంగా..

వెలుగొండలో కార్తీక సందడి

కొనకనమిట్ల: కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని ప్రసిద్ధ క్షేత్రం వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. నమో వేంకటేశాయా నమోనమః అంటూ శ్రీవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. రేగడపల్లి గ్రామం వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. కొనకనమిట్ల రామదూత క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో తీర్థప్రసాదాలు అందజేశారు.


వెలుగొండలో భక్తుల పూజలు

అనాథలను చదువుల్లో ప్రోత్సహించాలి

యర్రగొండపాలెం: తల్లి, దండ్రి కోల్పోయిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని చదువుల్లో ప్రోత్సహించాలని ఎంఈవో పి.ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక కేజీబీవీలో 7వ తరగతి చదువుతున్న అనాథ వి.హర్షిణి జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిపారు. ఎంఈవో బాలికతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అనాథలమనే నిరుత్సాహం వారిలో కలగకుండా చైతన్యం, ధైర్యం, వెలుగును నింపే చదువులను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రిన్సిపాల్ ఎస్. తిరుమలదేవిని ఆయన అభినందించారు.


హర్షిణితో కేక్ కట్ చేయిస్తున్న ఎంఈవో

336 మందికి వైద్య పరీక్షలు

గిద్దలూరు రూరల్: మండలంలోని ఓబులాపురంలో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం 336 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి

గిద్దలూరు రూరల్: భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ అన్నారు. పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన బూత్ కమిటీ, శక్తి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ప్రయత్నించాలన్నారు. బీజేపీ నాయకులు రామాంజనేయులు, మారుతి ప్రసాద్, పిడతల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.


కొమరోలులో విస్తారంగా వర్షాలు

కొమరోలు: మండలంలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. మండలంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగగా పంటలకు స్వల్ప నష్టం వాటిల్లింది. చింతలపల్లి, మూలపల్లి విద్యుత్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలను నెలకొల్పి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మండలంలోని పామూరుపల్లి, మిట్టమీదిపల్లి, రెడ్డిచెర్ల ప్రాంతాల్లో పడిన వర్షాలకు శనగ, మొక్కజొన్న, వరి పంటలకు నష్టం వాటిల్లింది.


నేలకొరిగిన విద్యుత్ స్తంభం

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

తర్లుపాడు: స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థులకు జగనన్న సురక్షలో భాగంగా స్పెషలిస్టు డాక్టర్ హరీష్ కంటి పరీక్షలు నిర్వహించారు. హెచ్‌ఎం సుధాకర్ చేతులమీదుగా వారికి శనివారం కళ్లద్దాలను అందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధాకర్ మాట్లాడుతూ జగనన్నసురక్షలో భాగంగా విద్యార్థులకు అవసరమైన వారికి ఉచితంగా నాణ్యమైన కళ్లద్దాలను ప్రభుత్వం అందించినట్లు తెలిపారు.


కళ్లద్దాలు చూపుతున్న హెచ్‌ఎం సుధాకర్

అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడి మృతి

పొదిలి రూరల్: నగర పంచాయతీలోని పోతవరం హెచ్‌డీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దర్శి వెంకట లక్ష్మీనరసింహ శాస్త్రి (56) శనివారం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా షుగరు, బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ ఉంటున్నాడు. శుక్రవారం గుండె పోటు రావడంతో వెంటనే నెల్లూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయనకు భార్య, కుమరుడు, కుమార్తె ఉన్నారు.


దర్శి వెంకట నరసింహ శాస్త్రి (ఫైల్)